పత్రికాప్రకటన కాకినాడ డిసెంబరు 19, 2019.

రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించి అమలు చేస్తుందని, వాటి ఫలాలు ప్రజలకు చేరేలా సచివాలయ వ్యవస్థను బలోపేతం చేయుటకు తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలక్టరు డి.మురళీధర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారంనాడు కాకినాడ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎమ్.పి.డి.ఓలతో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు చేపట్టవల్సిన చర్యలపై కలక్టరు సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టరు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా సచివాలయ పోస్టుల భర్తీ ప్రక్రియ చాలా వరకు పూర్తయిందని, అలాగే భవనాలు కూడా సిద్ధం చేయడం జరిగిందన్నారు. వచ్చే జనవరి నుండి సచివాలయులకు అవసరమైన పర్నిచర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అలాగే ఆర్.ఓ ప్లాంటు సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఇంటర్ నెట్ కనక్టవిటీ సౌకర్యం ఒక డ్రైవ్ గా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నరేగాలో కొన్ని ప్రాధాన్యత పనులు చేపట్టి నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఇంటర్నల్ రోడ్లు కవర్ చేసామని, సిసిడ్రైన్స్ పనులుకు నిధులు వచ్చాయని, వాటిని కూడా చేపట్టాలని కలక్టరు సూచించారు. నాడు-నేడులో పాఠశాలల కాంపౌండ్ వాల్స్ పనులు చేపట్టాలని కలక్టరు సూచించారు. అలాగే ఇళ్ల స్థలాల పంపిణీకి సంబంధించి భూమి చదునుచేసి లేఅవుట్ చేసి, రాళ్లు పాతి తయారు చేయాలన్నారు. వచ్చే జనవరి 20వ తేదీ పంచాయితీ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ వచ్చే అవకాశమున్నందున మంజూరు చేసిన పనులన్నింటిని చేపట్టి ప్రారంభించాలన్నారు. నవశకం పథకానికి సంబంధించి సర్వే పూర్తి అయిందని ఎక్కడైనా మిగిలి ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలని కలక్టరు మురళీధర్ రెడ్డి ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జెసి-2 జి.రాజకుమారి, జెడ్.పి సిఇఓ ఎమ్.జ్యోతి, డిపిఓ ఎస్.వి.నాగేశ్వర నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎమ్.పి.డి.ఓలు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)